క్లుప్తంగా

ఆసరా సభలను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న ఎంపీపీ రఘురామ్

గార: మండలంలో జరగనున్న ఆసరా సభలను విజయవంతం చేయాలని ఎంపీపీ గొండు రఘురామ్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఆసరా పంపిణీ కార్యక్రమంలో భాగంగా సోమవారం సన్నద్ధత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 24వ తేదీ నుంచి ఆరు సమావేశాలు జరుగుతాయని, సమీప పంచాయతీల లబ్ధిదారులు హాజరయ్యేలా చూడాలన్నారు. సమావేశాల్లో మంత్రి ధర్మాన ప్రసాదరావు పాల్గొంటారన్నారు. సమావేశంలో ఎంపీడీవో సంజీవి రమణయ్య, వైఎస్సార్‌సీపీ కన్వీనర్ పీస గోపి, ముంజేటి కృష్ణమూర్తి, వైస్ ఎంపీపీలు అరవల రామకృష్ణ, అందవరపు బాలకృష్ణమూర్తి, పీస శ్రీహరిరావు, మార్పు పృధ్వీరాజ్, ఏపీఎం భాగ్యలత, సీఎఫ్‌లు పాల్గొన్నారు.

ప్లేట్లు పంపిణీ

ఎచ్చెర్ల: లావేరు మండలంలోని నాగంపాలెం గ్రామ విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం పథకంలో భాగంగా స్టీల్ ప్లేట్లను ఎంఈఓ ఈశ్వరరావు సోమవారం పంపిణీ చేశారు. హెచ్ఎం పి.రవికుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

పరామర్శ..



ఉదయ్‌కుమార్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

జి.సిగడాం: దవళపేట గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు బొడ్డేపల్లి ఉదయ్‌కుమార్ తల్లి వరలక్ష్మి ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. ఆ కుటుంబాన్ని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ సోమవారం పరామర్శించారు. పరామర్శించిన వారిలో పార్టీ నాయకుడు పేడాడ శ్రీరామ్మూర్తి, సర్పంచ్ వడిశ మహేశ్వరరావు, పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ పేడాడ శ్యామలరావు, కృష్ణంరాజు, రామచంద్రరావు ఉన్నారు.

అర్హులందరికీ ఆసరా

ఎచ్చెర్ల క్యాంపస్: స్వయం సహాయ సంఘాల్లో అర్హులందరికీ ప్రభుత్వం రుణమాఫీ పథకం వైఎస్సార్ ఆసరా అందజేస్తుందని ఎంపీపీ మొదలవలస చిరంజీవి అన్నారు. మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ నెల 25వ ఎచ్చెర్లలో ఆసరా సభ నిర్వహించనున్నట్లు చెప్పారు. ఇప్పటివరకు నాలుగు విడతల్లో రుణమాఫీ మహిళల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని, త్వరలో ఐదో విడత నిధులు జమ అవుతాయన్నారు. ఏపీఓ సత్యనారాయణ, ఏపీఎం రాంమూర్తి పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం రూరల్: సింగుపురంలోని రైతు భరోసా కేంద్రాన్ని మండల వ్యవసాయాధికారిణి ఉషాకుమారి సోమవారం పరిశీలించారు. ధాన్యం కొనుగోలు సేకరణ, డీఈవో, టెక్నికల్ అసిస్టెంట్ పనితీరుపై ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. 609 మంది రైతుల నుంచి 26,550 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసినట్లు వీఏఏ

శ్రీకాకుళం ఓటర్లు 2,70,055 మంది

శ్రీకాకుళం రూరల్: శ్రీకాకుళం నియోజకవర్గంలో 2,70,055 మంది ఓటర్లు నమోదైఉన్నట్టు శ్రీకాకుళం ఆర్డీవో సీహెచ్ రంగయ్య సోమవారం తెలిపారు. ఇందులో పురుషులు 1,33772, స్త్రీలు 1,36,252 ఉన్నట్టు చెప్పారు. కొత్తగా ఓటు నమోదు చేసుకున్న వారు 13,355 మంది ఉన్నారన్నారు. తేజేశ్వని, టెక్నికల్ అసిస్టెంట్ అనిత తెలిపారు.

ముమ్మరంగా కుల గణన



సంతసీతారంపురంలో కులగణన నిర్వహిస్తున్న దృశ్యం

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్ల మండలంలో ముమ్మరంగా కుల గణన సాగుతోంది. మండలంలోని 28 గ్రామ సచివాలయాలు పరిధిలో గ్రామ వలంటీర్లు, సచివాలయ సిబ్బంది కుల గణన సర్వే నిర్వహిస్తున్నారు. వలస వెళ్లిన వారి వివరాలను బయోమెట్రిక్, ఓటీపీ ఆధారంగా నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు కుల గణన నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ వి.సత్యనారాయణ తెలిపారు.

జయ జయ రామా..

ఊళ్లన్నీ శ్రీరాముని స్మరణలో మునిగిపోయాయి. జైశ్రీరాం నామస్మరణతో మారుమ్రోగాయి. ప్రతివీధి ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. భక్తిభావం వెల్లివిరిసింది. ప్రతిఇంటిలో సందడి వాతావరణం నెలకొంది. ఆయోధ్యలో సోమవారం జరిగిన శ్రీరాముని విగ్రహ ప్రాణప్రతిష్ట సందర్భంగా శ్రీకాకుళం, ఎచ్చెర్ల నియోజకవర్గాల్లోని అన్ని గ్రామాల్లో ఉత్సాహభరిత వాతావరణం నెలకుంది. రామమందిరాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. చలువ పందిళ్లువేసి సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. సీతారాముల చిత్రపటాలతో వైభవంగా శోభాయాత్రను నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు.



శ్రీకాకుళం కల్చరల్: వరసిద్ధి వినాయక పంచాయతన దేవాలయంలో పూజలు



శ్రీకాకుళం కల్చరల్: కోదండరామునికి హారతి ఇస్తున్న అర్చకులు



శ్రీకాకుళం కల్చరల్: కోదండరామస్వామివారి పాదాలు ఉన్న శఠగోపానికి బంగారు పూలతో అర్చనలు



శ్రీకాకుళం కల్చరల్: బలగ హరేరామమందిరంలో సామూహిక పారాయణలు



శ్రీకాకుళం కల్చరల్: బాలత్రిపుర కాలభైరవ పీఠంలో పూజలు



శ్రీకాకుళం కల్చరల్: గుజరాతీపేటలోని రామమందిరం వద్ద అన్నప్రసాద వితరణ



గార: కొమరవానిపేటలో విగ్రహాలతో శోభాయాత్ర



గార: కె.సైరిగాంలో శోభాయాత్ర



గార:కొమరవానిపేటలో అన్నదానం జరుగుతున్న దృశ్యం



అరసవల్లి: అనివెట్టి మండపంలో రామభక్తుల కోలాట ప్రదర్శన



అరసవల్లి ఆలయంలో రామనామం, రామబాణం రంగవల్లికను తిలకిస్తున్న ప్రధానార్చకులు శంకరశర్మ తదితరులు



అరసవల్లిలో శంఖారావం పూరిస్తున్న దృశ్యం



అరసవల్లి ఆలయంలో మెట్టు మెట్టుపై శ్రీరామ్



ప్రధాన ద్వారం వద్ద రంగవల్లులు



శ్రీకాకుళం న్యూకాలనీ: జై శ్రీరామ్ అక్షరాల ఆకృతిలో పీఎన్ కాలనీలోని శ్రీసాయి విద్యా మందిర్ స్కూల్ విద్యార్థులు



ఎచ్చెర్ల క్యాంపస్: సంతసీతారాంపురంలో ఘటాలతో శోభాయాత్ర నిర్వహిస్తున్న భక్తులు



రణస్థలం: రామతీర్థాల కూడలిలో అయోధ్య బాలరాముడి ప్రతిష్ట మహోత్సవాలను లైవ్‌లో తిలకిస్తున్న భక్తులు



ఎచ్చెర్ల క్యాంపస్: కుశాలపురం రామాలయం వద్ద జై శ్రీరామ్ పేరుతో దీపారాధన



జి.సిగడాం: మండల కేంద్రంలోని కాపు వీధిలో ప్రసాదాన్ని తయారు చేసిన భక్తులు



ఎచ్చెర్ల క్యాంపస్: కుశాలపురంలో శోభాయాత్ర నిర్వహిస్తున్న రామ భక్తులు



శ్రీకాకుళం రూరల్: సింగుపురం పురవీధుల్లో భజన కార్యక్రమం చేస్తున్న దృశ్యం



స్వామివారికి అభిషేకాలు



నృత్యాలు చేస్తున్న కళాకారులు



శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళంలోని శ్రీరామ ఆలయంలో బీజేపీ నాయకుల హోమం



శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళంలోని వివేకానందుని విగ్రహం వద్ద విశాఖ స్కూల్ విద్యార్థుల శోభాయాత్ర



నాగావళి నదిలో శ్రీరామక్రతువులో పాల్గొనేందుకు వెళుతున్న భక్తులు



శ్రీకాకుళం కల్చరల్: పద్మావతినగర్ కాలనీ వాసుల శోభాయాత్ర



అరసవల్లి: ఏపీహెచ్‌బీ కాలనీలో శ్రీరామ, హనుమాన్ వేషధారణలో కళాకారులు

సైనికుల్లా పనిచేయాలి



కార్యకర్తలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

జి.సిగడాం: వైఎస్సార్‌సీపీ శ్రేణులు సైనికుల్లా పనిచేసి మరోసారి జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంను చేయాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ పిలుపునిచ్చారు. ఈ నెల 27న భీమిలిలో నిర్వహించనున్న ఎన్నికల శంఖారావం సభను విజయవంతం చేయాలని కోరారు. దవళపేటలో పార్టీ కార్యకర్తలో ఏర్పాటు సమావేశంలో సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం జగన్ ఇచ్చిన హామీల్లో 98 శాతం పూర్తిచేశారన్నారు. టీడీపీ, జనసేన నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలన్నారు. జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. సర్పంచ్ వడిశ మహేశ్వరరావు, సచివాలయ కన్వీనర్ పేడాడ శ్రీరామ్మూర్తి, పేడాడ శ్యామలరావు, కంచరాన రమణారావు, మొదలవలస రామచంద్రరావు, పేడాడ కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

ట్యాబ్‌ల పంపిణీ



ఎచ్చెర్ల క్యాంపస్: విద్యార్థులతో ఎంపీపీ చిరంజీవి

ఎచ్చెర్ల క్యాంపస్: ఫరీదుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం సమకూర్చిన ట్యాబ్‌లను ఎంపీపీ మొదలవలస చిరంజీవి సోమవారం అందజేశారు. ట్యాబ్ విలువ రూ. 33వేల ఉంటుందన్నారు. విద్యకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. హెచ్ఎం టి.నారాయణమూర్తి, ఉపాధ్యాయుడు సత్తారు శ్రీనివాసరావు, సర్పంచ్ కొత్తకోట పూర్ణచంద్రరావు, స్కూల్ కమిటీ ఛైర్మన్ సత్తారు గోపి పాల్గొన్నారు.

కార్పొరేట్‌కు దీటుగా..

జి.సిగడాం: స్థానిక ఎమ్మార్సీలో పలు యూపీ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం మంజూరు చేసిన ట్యాబ్‌లను ఎంఈఓలు అరసాడ రవి, ముళ్ల శ్రీనివాసరావు సోమవారం పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు దుంగ వీరయ్య, బాలి రామినాయుడు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలలో..

రణస్థలం: మండలంలోని ఆదర్శ పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందించిన ట్యాబ్‌లను స్కూల్ కమిటీ ఛైర్మన్ టేకి లక్ష్మణరావు (బ్రహ్మాజీ) పంపిణీ చేశారు. ప్రిన్సిపాల్ పి.శ్రీధర్, స్కూల్ కమిటీ వైస్ ఛైర్మన్ నాగరాజు ఉన్నారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థికి అభినందనలు



మణికంఠను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

మందస: మందసలోని శ్రీరాజా శ్రీనివాస స్మారక జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి మదకల మణికంఠ జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యాడు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మహారాష్ట్రలో జరగనున్న అండర్-19 పోటీలకు ఆంధ్రప్రదేశ్ జట్టు తరఫున ఆడనున్నాడు. దీంతో మణికంఠను హెచ్ఎం జె.రవికుమార్, పీడీ ఎం.తిరుపతిరావు, ఉపాధ్యాయులు సోమవారం అభినందించారు. జాతీయస్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.

సోంపేట రోటరీ క్లబ్‌కు పురస్కారం

సోంపేట: సోంపేట రోటరీ క్లబ్ ద్వారా అందిస్తున్న సేవలకు పురస్కారం లభించింది. అంతర్జాతీయ రోటరీ ఆధ్వర్యంలో క్లబ్‌కు టీఆర్ఎఫ్ ప్లాటినం-2 పురస్కారం దక్కిందని రోటరీ అధ్యక్షుడు దుద్ది శ్రీనివాసరావు సోమవారం తెలిపారు. విజయవాడలో ఆదివారం రాత్రి అంతర్జాతీయ రోటరీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో అవార్డును అందుకున్నట్టు పేర్కొన్నారు. సోంపేట రోటరీ అందిస్తున్న సేవలను పలువురు రోటరీ ప్రతినిధులు కొనియాడినట్టు చెప్పారు. సోంపేట రోటరీ అధ్యక్షుడు దుద్ది శ్రీనివాసరావు, కార్యదర్శి పి.వి.కృష్ణారావు అవార్డు అందుకున్నారు. సోంపేటకు చెందిన 50 మంది రోటరీ సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

అ'పూర్వ' కలయిక



ఒకేవేదికపై పూర్వ విద్యార్థులు

శ్రీకాకుళం రూరల్: శ్రీకాకుళం పరిధిలోని ఇలిసిపురం అంబేడ్కర్ విజ్ఞాన మందిరంలో 1994–95 బ్యాచ్ ఎంహెచ్ఎస్ స్కూల్ (బలగ)లో చదివిన పూర్వ విద్యార్థులంతా సోమవారం ఒకే వేదికపై కలుసుకున్నారు. ఈసందర్భంగా ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ మిఠాయిలు తినిపించుకున్నారు. డ్యాన్స్‌లు చేస్తూ, పాటలు పాడుతూ సందడి చేశారు. గ్రూపుఫొటోలు తీసుకొని మురిసిపోయారు.

ఓటర్ల జాబితా విడుదల



ఈవీఎంల పనితీరుపై అవగాహన కల్పిస్తున్న ఎస్‌డీసీ పద్మావతి

రణస్థలం: ఎచ్చెర్ల నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లోని 309 పోలింగ్ స్టేషన్ల పరిధిలో నమోదైన ఓటర్ల జాబితాను ప్రచురించడం జరిగిందని నియోజకవర్గం ఎన్నికల పరిశీలన అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.పద్మావతి తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తుది ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల సమగ్ర వివరాలను సోమవారం విడుదల చేశారు. 309 పోలింగ్ కేంద్రాల్లో ఉన్న అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, బూత్ లెవెల్ ఏజెంట్లు ఓటర్ల జాబితాలను సిద్ధం చేయడం జరిగిందన్నారు. కొత్త ఓటర్ల జాబితాలు అన్ని పార్టీల నేతలకు అందజేస్తామన్నారు. అనంతరం ఈవీఎం, వీవీప్యాడ్‌ల పనితీరును సమీక్షించారు. తహసీల్దార్ సనపల కిరణ్‌కుమార్, దీలిప్ చక్రవర్తి, టి.సత్యనారాయణ, పప్పల వేణుగోపాల్, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ జి.కె.శ్రీనివాస్, వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.